

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

● జలమండలి అధికారులకు ఎమ్మెల్యే కాలేరు ఆదేశం

గోల్నాక, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గంలోని ఐదు డివిజన్లలో జలమండలి ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి అధికారులతో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సమావేశం నిర్వహించి కొనసాగుతున్న అభివృద్ధి పనులను పూర్తి స్థాయిలో సమీక్షించారు. పనులలో జరుగుతన్న జాప్యానికి గల కారణాలను అడిగితెలుసుకుని జాప్యం జరగకుండా పనులు వేగవతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఐదు డివిజన్లలో చేపట్టాల్సిన పనులపై సమీక్షించి వాటిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

బీసీ జనగణనను సద్వినియోగం చేసుకోవాలి

● టీపీసీసీ కార్యదర్శి అజయ్‌కుమార్

నల్లకుంట, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ జనగణనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ కార్యదర్శి ఎన్.అజయ్‌కుమార్ కోరారు. వివిధ కారణాల నేపథ్యంలో గత సర్వేలో వివరాలు ఇవ్వని వారు మాత్రమే రీ సర్వేను వినియోగించుకోవాలని ఆయన కోరారు. శనివారం హైదర్‌గూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రీ సర్వేను 28వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించిందని ఆయన గుర్తు చేశారు.

బీసీలను మోసం చేయడానికి సీఎం కుట్ర

● ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్



జి.ఆనంద్‌గౌడ్

అంబర్‌పేట, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): బీసీలలో కులాల వారీగా చీలికలు తీసుకువచ్చి బీసీలను మోసం చేయడానికి మరోసారి సీఎం రేవంత్‌రెడ్డి కొత్త అవతారం ఎత్తారని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్‌గౌడ్ ఆరోపించారు. శనివారం అంబర్‌పేటలో జరిగిన బీజేపీ బీసీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలకు కులాల వారీగా ప్రకటించిన వాగ్దానాలు ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆరోపించారు. బీసీలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంతో పాటు కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసినప్పుడే మీ చిత్తశుద్ధి తెలుస్తుందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కుట్రను బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రభుత్వ అసలు నిజస్వరూపాన్ని బహిర్గతం చేస్తూ బీసీలను జాగృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.



ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ రామచంద్రనాయక్‌ను ఆహ్వానిస్తున్న కాసుల వినోద్, తదితరులు

25 నుంచి వీరభద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

బర్కత్‌పుర, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): మహబూబాద్ కురవి వీరభద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 25 నుంచి మార్చి 12వ తేదీ వరకు జరగనున్నాయని శ్రీవీరభద్ర స్వామి సేవా సమితి ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా 27న బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదానం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ రామచంద్రనాయక్‌ను శనివారం కలిసి ఆహ్వానించినట్లు కాచిగూడలోని సేవా సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రతినిధులు మంచు ఆనంద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎంఎస్‌లో వైద్య శిబిరం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): జెనోమ్ ఫౌండేషన్, జెనెటిక్ డయాగ్నస్టిక్స్ క్లినికల్ సర్వీసెస్లో ఆధ్వర్యంలో ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (ఏఎంఎస్)లో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. పాలీసిస్టిక్ ఓవేరియన్ డిసీజ్ (పీసీవోడీ), థైరాయిడ్ రుగ్మతలు, డిప్రెషన్, అలర్జీలు, మధుమేహంతో సహా బాల్య ఆరోగ్య పరిస్థితులపై అవగాహన పెంచడానికి ఈ శిబిరం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. వైద్య శిబిరంలో 250 మంది విద్యార్థులు సమగ్ర ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు, ఎక్కువ మంది పీసీవోడి, ఇతర స్త్రీ జననేంద్రియ రుగ్మతలతో బాధపడుతున్నట్లు గుర్తించినట్లు గైనకాలజిస్టు డాక్టర్ జీవీవీఎస్ కనకభూషణం వివరించారు. కార్యక్రమంలో ఏఎంఎస్ చైర్మన్ చక్రపాణి, బయోటెక్నాలజీ విభాగాధిపతి సంధ్య, గాంధీ వైద్యులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

బర్కత్‌పుర, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): ఓ ఇంట్లో సీసీ కెమెరాలను అమరుస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో సీసీ కెమెరా టెక్నీషియన్ మృతి చెందిన సంఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దోమలగూడ ప్రాంతానికి చెందిన రమేష్ (19) సీసీ కెమెరాల టెక్నీషియన్. శనివారం రాత్రి కాచిగూడ చెప్పల్ బజార్‌లోని మూడంతస్తుల ఇంట్లో సీసీ కెమెరాలను అమర్చుతున్నాడు. ఆ ఇంటిపై హై టెన్షన్ విద్యుత్ వైర్లు ఉన్నాయి. ఇది గమనించని రమేష్ సీసీ కమెరాకు సంబంధించిన కేబుల్ వైర్లు విద్యుత్ తీగల పైనుంచి విసరగా కేబుల్ వైర్ల ద్వారా విద్యుత్‌ఘాతానికిగురై అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రమేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యం

బర్కత్‌పుర, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): మందులు తెచ్చుకుంటానని బయటకు వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన సంఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వీరన్న గుట్టకు చెందిన ప్రకాష్ కుమార్తె భాను శ్రీ(24) శనివారం సాయంత్రం ఇంటినుంచి మెడికల్ షాప్‌కు వెళ్లి తిరిగి రాలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతికిన ఆమె ఆచూకీ లభించలేదు. దాంతో శనివారం రాత్రి భానుశ్రీ మేనమామ శివరాజ్ కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్యామ్ మృతి



శ్యామ్ (ఫైల్)

నల్లకుంట, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): నల్లకుంట డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కె.శ్యామ్ ఆలియాస్ గోల్నాక శ్యామ్(58) అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. డివిజన్ గోల్నాక కూరగాయల మార్కెట్ హనుమాన్‌నగర్‌కు చెందిన శ్యామ్ మాజీ ఎంపీ వి.హనుమంతరావు శిష్యుడుగా నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్తగా సేవలందించారు. తర్వాత బీఆర్ఎస్‌లో చేరిన శ్యామ్ పదవులు పొంది పార్టీ కోసం పని చేశారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం వారి నివాసంలో మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ రాజకీయ పార్టీల నేతలు దూసరి శ్రీనివాస్‌గౌడ్, కోటం అనిల్‌కుమార్, వర్కాల కృష్ణ, కె.జె.బాబు, మల్లంపేట సతీష్ ముదిరాజ్, ఆనంద్‌కుమార్ తదితరులు శ్యామ్ మృతదేహానికి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. శ్యామ్ అంత్యక్రియలు ఆదివారం ఉదయం 11 గంటలకు హర్రాజీపెంటలోని హిందూ శ్మశాన వాటికలో జరుగుతాయని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

ముషీరాబాద్ సర్కిల్‌కు డీఎంసీ నియామకం

పూర్తి స్థాయి డిప్యూటీ కమిషనర్ లేక 25 రోజులు ● కొత్తగా రామానుజులరెడ్డి

రాంనగర్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముషీరాబాద్ సర్కిల్‌కు ఎట్టకేలకు పూర్తి స్థాయి డిప్యూటీ కమిషనర్‌ను జీహెచ్‌ఎంసీ కమిషనర్ నియమించారు. భువనగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసిన పి.రామానుజులరెడ్డిని డీఎంసీగా నియమిస్తూ జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. రామానుజలరెడ్డి శనివారం సాయంత్రం డీఎంసీగా బాధ్యతలు స్వీకరించారు. గత నెల 29వ తేదీ నుంచి ఇన్‌చార్జి డీఎంసీగా ఉన్న మారుతీదివాకర్‌రావు ఆయనకు బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు చేపట్టిన ఆయన ముందుగా కమిషనర్, జోనల్ కమిషనర్లను మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు స్వీకరించిన నూతన డీఎంసీని సర్కిల్‌లో పనిచేస్తున్న సిబ్బంది కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ముషీరాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తానన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఆస్తి పన్ను టార్గెట్‌కు చేరుకోవడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా రోజువారిగా పర్యవేక్షణ చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకరించాలని డీఎంసీ కోరారు.

ముషీరాబాద్ సర్కిల్‌కు డీఎంసీ లేక కుంటుపడ్డ పాలన అనే కథనం ఆంధ్రజ్యోతిలో ఈ నెల 11వ తేదీన ప్రచురితమైంది. ఈ కథనాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, జీహెచ్‌ఎంసీ అధికారులు, ప్రజా సంఘాల నేతలు జీహెచ్‌ఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో కమిషనర్ స్పందించి నూతన డీఎంసీగా రామానుజులరెడ్డిని నియమించారు



జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయం



పి.రామానుజులరెడ్డి

డీఎంసీ లేక కుంటుపడిన పాలన

ముషీరాబాద్ సర్కిల్‌కు డీఎంసీగా పనిచేసిన మహ్మద్ ఖాదర్ మోహినుద్దీన్ గడచిన జనవరి 29వ తేదీన కరీంనగర్‌కు బదిలీ అయ్యారు. అప్పటి నుంచి అంబర్‌పేట సర్కిల్ డీఎంసీ మారుతీదివాకర్‌రావు ఇన్‌చార్జి డీఎంసీగా కొనసాగుతూ వచ్చారు. పూర్తి స్థాయిలో డీఎంసీ లేక పరిపాలన కుంటుపడిందనే విమర్శలు వచ్చాయి. నూతన డీఎంసీగా రామానుజులరెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో ఎలాంటి ఇబ్బందులు ఉండవని పలువురు భావిస్తున్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి: వీహెచ్

అంబర్‌పేట, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చదువుతో పాటు ఆటలలో అన్ని రకాలుగా తగిన ప్రోత్సాహం అందజేస్తుందన్నారు. అంబర్‌పేటలోని కేంబ్రిడ్జ్ పాఠశాల స్పోర్ట్స్ డే వేడుకలు శనివారం అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు శారీరక దృఢత్వం పెరుగుతుందని, మానసిక ఉత్సాహం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ యాసిన్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్.లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు



పేదలకు ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజశ్రీ వివేక్ తదితరులు

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే ముఠా గోపాల్

రాంనగర్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు బస్తీలు, కాలనీలలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. రాంనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లిలోని శ్రీరామ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం రూపుల వసంత, దయానంద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామంతపూర్‌కు చెందిన మెడి ఐ కేర్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారిలు హాజరై ప్రారంభించారు. శిబిరంలో ప్రజలకు కంటి వైద్య చికిత్సలు అందించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా ఇచ్చారు. కార్యక్రమంలో వసంత, దయానంద్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ రాజశ్రీ వివేక్, డాక్టర్ ప్రసన్నకుమార్, డాక్టర్ ప్రశాంత్, బీఆర్ఎస్ నాయకులు ఆర్.వివేక్, శ్రీరామ్‌నగర్ బస్తీ చైర్మన్ రాములు, అధ్యక్షుడు హరినాథ్; ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఉపాధ్యక్షుడు గోపి, కోశాధికారి రవి, సంతోష్, బీజేపీ నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగేష్ ముదిరాజ్

కృష్ణానదీ జలాల వాడకంలో అన్యాయం

● బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు నాగేష్

రాంనగర్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): కృష్ణానదీ జలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్ర పోతుందని, కృష్ణా జలాల వాడకంపై నేడు జరిగే రెండు రాష్ట్ర ప్రభుత్వాల సమావేశానికి హరీష్‌రావును ఆహ్వానించాలని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు ఎం.నాగేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం రాంనగర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణా నదీ జలాలను ఏపీ ప్రభుత్వం దోపిడీ చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుందని విమర్శించారు. హరీష్‌రావు అనుభవం తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు జరిగేలా చూడాలని కోరారు. కృష్ణా నది జలాలపై అన్యాయం జరిగితే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఏసీ రిపేరింగ్‌లో ఉచిత శిక్షణ

ముషీరాబాద్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): జనహిత సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని మేనేజింగ్ ట్రస్టీ ఎస్.నర్సింహమూర్తి అన్నారు. ముషీరాబాద్ చౌరస్తా సమీపంలోని భోలక్‌పూర్ ఇంటి నంబర్ 6-4-450/ఏలో శిక్షణా కేంద్రంలో గృహోపకరణాలు ఏసీ, ఎయిర్ కూలర్, ఫ్రిజ్, వాషింగ్‌మెషిన్, గీజర్‌ల రిపేరింగ్ గురించి 10 రోజుల ఉచిత శిక్షణకు 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు హాజరు కావాలని ఆయన కోరారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌లను అందజేస్తామని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు శ్రీనివాస్ సెల్ నంబర్ 8106887523లో సంప్రదించాలని ఆయన అన్నారు.

నేడు సంజీవ హనుమాన్ ఆలయ కమిటీ ఎన్నికలు

ముషీరాబాద్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): భోలక్‌పూర్ పద్మశాలి కాలనీలోని సంజీవ హనుమాన్ దేవాలయ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు శనివారం ఎన్నికలు నిర్వహిస్తున్నాట్లు ఎన్నికల అధికారి రాజపేట ఆంజనేయులు శనివారు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఎన్నికల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. ఫలితాలను అదేరోజు వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.



ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ కవి భూపతి వెంకటేశ్వర్లు, రత్నం, ఉషారాణి తదితరులు

పురస్కారాలు బాధ్యతను పెంచుతాయి

● ప్రముఖ కవి భూపతి వెంకటేశ్వర్లు

రాంనగర్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): పురస్కారాలు బాధ్యతను మరింత పెంపొందిస్తాయని ప్రముఖ కవి, తెలంగాణ ప్రజా సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన తెలుగు కళారత్నాలు, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న వారికి ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డాక్టర్ ఉషారాణి, రత్నం, హైకోర్టు న్యాయవాది డాక్టర్ వెంకటేశ్వర్ రావు, తెలంగాణ ఉద్యమకారుడు రుద్రాల స్వామి, ప్రతాప్‌కుమార్, కోటేశ్వరరావు, కర్నాటక సంగీత గాయకుడు బాలసుబ్రహ్మణ్యం, నాట్య గురువు లావణ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

సమసమాజ స్థాపనకు పాటుపడాలి: జాన్‌వెస్లీ

రాంనగర్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): దేశంలో అసమానతలు లేని సమసమాజ స్థాపనకు యువత పాటుపడాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. శనివారం గోల్కొండ చౌరస్తాలోని సీపీఐ (ఎం) హైదరాబాద్ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో యువ కార్యకర్తల శిక్షణ తరగతుల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజలను విభజించి పాలించే విధానం, మతపరమైన రాజకీయాలు కొనసాగుతున్నాయని, వాటిని అడ్డుకోవడానికి యువత ముందుకు రావాలన్నారు. సీపీఐ(ఎం) హైదరాబాద్ సెంట్రల్ కార్యదర్శి ఎం.వెంకటేష్, సభ్యులు కె.అశోక్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్‌రావు, ఎం.మహేందర్, జె.కుమారస్వామి, జి.నరేష్, ఎస్.మారన్న, జి.కిరణ్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న బీసీ కమిషన్ సభ్యుడు జయప్రకాష్

28వ వరకు బీసీ కులగణన

● బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్

రాంనగర్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): బీసీ కులగణన సర్వేలో బీసీలందరూ విధిగా పాల్గొని రీ సర్వేను జయప్రదం చేయాలని బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్ కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు విజయ్‌యాదవ్ ఆధ్వర్యంలో శనివారం అడిక్‌మెట్ డివిజన్‌లోని లలితానగర్ కమ్యూనిటీ హాల్‌లో బీసీ కులగణన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కులగణనలో పాల్గొనని వారికి ప్రభుత్వం మరోక అవకాశం కల్పిస్తూ సర్వేలో పాల్గొనడానికి ఈ నెల 28వ తేదీ వరకు గడువు విధించిందని, ఈ గడువులో బీసీలందరూ పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి కృష్ణమాచారి, మాజీ కార్పొరేటర్ రావి వెంకటరెడ్డి, నాయకులు వరదరాజు, కరణం సురేష్, కె.శ్రీనివాస్‌రావు, ఆనంద్ ముదిరాజ్, కిరణ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



కాచిగూడ ట్రాఫిక్ పీఎస్‌ను సందర్శించి మాట్లాడుతున్న అడిషనల్ సీపీ

ట్రాఫిక్ సిబ్బంది అందుబాటులో ఉండాలి

● ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్

బర్కత్‌పుర, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ అన్నారు. శనివారం కాచిగూడ ట్రాఫిక్ పీఎస్‌ను తనిఖీ చేశారు. పీఎస్‌లో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది పనితీరు, రికార్డుల మెయింటెనెన్స్‌పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాచిగూడ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఎలా చేయాలో పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ సిబ్బంది క్రమశిక్షణతో ఉండాలని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్, కాచిగూడ ట్రాఫిక్ పీఎస్ సీఐ ఎ.శ్రీనివాస్, ఎస్ఐలు శ్రీకాంత్, గఫార్, ఏఎస్ఐలు అనిల్‌గౌడ్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు చెల్లించకుంటే కరెంట్ కట్

● విద్యుత్ శాఖ ఏడీఈ వినోద్ కుమార్



కరెంట్ కనక్షన్ కట్ చేస్తున్న విద్యుత్ సిబ్బంది

ముషీరాబాద్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించని వారి కరెంట్ కనెక్షన్ కట్ చేస్తామని విద్యుత్ శాఖ ఏడీఈ వినోద్ కుమార్ హెచ్చరించారు. శనివారం పెండింగ్ బిల్లుల వసూలుకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ముషీరాబాద్ రాంనగర్ ప్రాంతాలలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లులు చెల్లించని వారి విద్యుత్ కనెక్షన్ చేసేందుకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అజామాబాద్ సెక్షన్ పరిధిలో రూ. కోటికి పైగా మొండి బకాయిలు ఉన్నాయని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు బాధ్యతతో బిల్లులు చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది పలు ప్రాంతాల్లో పర్యటించారు.

అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం కృషి

● పట్నం నాగభూషణం గౌడ్

ముషీరాబాద్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ ముషీరాబాద్ నియోజకవర్గం బి-బ్లాక్ కమిటీ ఉపాధ్యక్షుడు పట్నం నాగభూషణం గౌడ్ అన్నారు. శనివారం ముషీరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కళ సహకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకువచ్చారని పేర్కొన్నారు. రేషన్ కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవలో అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



పనులు చేయిస్తున్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్

సివిల్ సప్లయ్ శాఖ స్థలంలో చెత్తాచెదారం

● శుభ్రం చేయించిన కార్పొరేటర్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): పది సంవత్సరాలుగా డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న విధంగా మారిన సివిల్ సప్లయ్ విభాగం ఖాళీ స్థలానికి గాంధీనగర్ కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్ చొరవతో మోక్షం లభించింది. ఎస్ఆర్‌టి కాలనీలో నూతనంగా నిర్మించిన అమ్మవారి కమాన్ ప్రక్కన ఉన్న సివిల్ సప్లయ్ ఆఫీస్‌కు సంబంధించిన ప్రభుత్వ ఖాళీ స్థలంలో పదేళ్లుగా మట్టి, చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసన, దోమల వృద్ధిచెంది ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన ఆమె ప్రత్యేక దృష్టి సారించి శనివారం ఖాళీస్థలంలో పేరుకుపోయిన చెత్తాచెదారం, మట్టిని జీహెచ్‌ఎంసీ, రాంకీ సిబ్బంది ద్వారా తొలగించే పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంటు బీజేపీ జాయింట్ కన్వీనర్‌ఎ. వినయ్ కుమార్, బీజేపీ నేతలు ఉమేష్, జి. శ్రీనివాస్, సాయికుమార్, ఆనంద్‌రావు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఎస్ఎఫ్ఎ రాజ్‌కుమార్, రాంకీ సిబ్బంది మాధవి, రామకృష్ణ, వారి సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇచ్చిన హామీల అమలుకు ఉద్యమం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 22(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు ఉద్యమిస్తామని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వెంకట్, అడివయ్య తెలిపారు. స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పదవుల్లో దివ్యాంగులకు రిజర్వేషను ఇవ్వాలని పోరాటం చేస్తామని హెచ్చరించారు. శనివారం చిక్కడపల్లిలోని ఎన్‌పీఆర్‌డి రాష్ట్ర కార్యాలయంలో సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రయివేట్ సంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ నేతలు వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.